# మంగళ హారతులు

24 సందర్భాల్లో మీ పిల్లల
శుభకార్యాలల్లో మీరే పాడండి...



# మంగళహారతులు

మీ పిల్లల సకల శుభ కార్యాలలో మీరే పాడండి!!!



కూర్పు, సేకరణ

మైథిలీ వెంకటేశ్వరరావు

# మంగళ హారతులు



కూర్పు, సేకరణ

మైథిలీ వెంకటేశ్వరరావు

వెల: రూ. 11-00

ప్రథమ ముద్రణ

2012

# గణపతి పాట

సిద్ధి వినాయక శ్రితజన పోషక శ్రీ సిద్ధేశ్వర నమో నమో
మూషిక వామన మంజుల దాయక మోరేశ్వర శ్రీ నమో నమో
భవాని నందన బాల వినాయక భల్లాలేశ్వర నమో నమో
గజనాశ్రీ గణాధిసేవిత గిరిజానందన నమో నమో
చింతాహరణా చిన్మయ రూపా శ్రీచింతామణి నమో నమో
వీరగణపతే వామనరూపా వరద వినాయక నమో నమో
విఘ్న వినాయక విద్యాదాయక శ్రీవిఘ్నేశ్వర నమో నమో
మంగళ దాయక మదుర వినాయక మహాగణపతే నమో నమో
ఓం మహాగణపతే నమో నమో (3)



# బారసాల - సతులాల

పల్లవి : సతులాల చూడరే శ్రావణ బహుళాష్టమి
కతలాయ నడిరేయి కలిగే శ్రీకృష్ణుడు ॥ స ॥

చరణములు:

1. పుట్టే యిపుడే చతుర్భుజాలు శంఖుచక్రాలు
ఎట్టు ధరియించెనే ఈ కృష్ణుడు
అట్టే కిరీటము ఆభరణాలు దరించి
ఎట్టె ఎదుట ఉన్నాడు ఈ కృష్ణుడు ॥ స ॥

2. కొద దీర మరి నంద గోపునక యశోదకు
ఇదిగో తాబిడ్డడాయే ఈ కృష్ణుడు
అదన శ్రీవేంకటేశుడై అలమేట్మంగ కూడి
ఎదుటనే ఉన్నాడు ఈ కృష్ణుడు ॥ స ॥



# పుట్టినరోజు (మాధవా)

పల్లవి :

లాలి యదువంశ సోమా, శుభనామ లాలి నిజ భక్తకామా,

మమ్మేలు రాజగోపాలనామా ॥లాలి॥

చరణములు:

1. చూపులకు కానరావూ (2) నీ యొక్క
రూపమెరికిచూపమూ పుణ్యమెట్టిదో దేవకీ,
పుత్రునిగ బడయనిన్ను ॥లాలి॥

2. ఎన్ని నోములు నోచెనో, యశోద తానెట్టి
తపమొనరించెనో (2) బడ్డడని నినుపెంచ (2)
॥లాలి॥



# భోగిపండ్ల పాట

పల్లవి :

శశిముఖులారా రారే । ఈ పసిబాలునీకి
భోగిపండ్లూ పోయిదము
॥శశి॥

చరణములు:

1. అద్దపు చెక్కిళ్ళు । ముద్దూలొలుకూచుండు
తీరైన కస్తూరీ తిలకాము మెరసేను ॥శశి॥

2. మూడేసి దోసెళ్ళు । మెరయూచు శిరమూన।
వేడుకతో వెళ్ళి పోయూదాము తలకు (2)
॥శశి॥

3. వెంకటశివగురుడూ కింకరీవరదూడూ
శంకలేక మా శిశువునీ కాపాడు (2) ॥శశి॥

# వరలక్ష్మీవ్రతం అనంతరము అమ్మవారిని స్థిరంగా తమ ఇంట ఉండమని కోరుతూ పాడే పాట

పల్లవి :

స్థిరోభవా... వరదోభవా.. సుముఖోభవా..
సుప్రసన్నో భవా అమ్మా.. స్థిరోభవా....

చరణములు:

1. సువిశాలమైన సుస్థిరంబైనట్టి
మనసుండూనట్టుగా వరదోభవా అమ్మా॥స్థిరో॥
2. కోరికలు కోరేటి కోరికేలేనట్టి
మనసుండునట్లుగా వరదో భవా అమ్మా॥స్థిరో॥
3. సుమనోహరంబైన విశ్వమోహనమైన
నీ దరహాస చంద్రికలు సుముఖోభవా అమ్మా
॥స్థిరో॥



# మేలుకొలుపు పాట

పల్లవి :

మిన్నకవేసాలు మాని మేలుకోవయ్యా
చల్లనన నీ యోగనిద్ర చాలు మేలుకోవయ్య...
॥మిన్నక॥ కృష్ణా.. కృష్ణా...

చరణములు:

1. ఆవులు పే అలుకగా నరచీ పిదుకవలే
గోవిందుడా ఇంక మేలుకొనవయ్యా
ఆవలీవలీ పడతులు ఆటలు మరిగీ వచ్చి
త్రోవదాచుకున్నారు ప్రొద్దున
మేలుకోవయ్య ॥మిన్నక॥ కృష్ణా.. కృష్ణా...

2. వాడల గోపికలెల్లా వచ్చి నిన్ను ముద్దాడ
కూడియున్నారిదే మేలకొనవయ్యా
తోడనే యశోద గిన్నెతో పెరుగు వంటకము
ఈడకు తెచ్చి పెట్టినింక మేలుకోవయ్య
॥మిన్నక॥ కృష్ణా.. కృష్ణా...

3. పిలచీ నందగోపుడూ పేరుకొని అదె,
కన్ను కొలుకులు విచ్చి ఇంక మేలుకొనవయ్యా
అలరిన శ్రీవేంకటాద్రిమీది బాలకృష్ణ
ఇల మా మాటలు వింటివి ఇంక మేలుకోవయ్య
॥మిన్నక॥ కృష్ణా.. కృష్ణా...

# లాలి పాట

పల్లవి :

లాలి శ్రీకృష్ణయ్య నవలీలా మేఘావర్ణా
బాలా గోపాలా నా స్వామీ నిదురపోవయ్యా (2)
॥లాలి॥

కృష్ణా.....

చరణములు :

1. ఇందరిలోపల నీకూ ఎవరూ కావలెనయ్యా (కృష్ణ)
ఇందీవరజాక్షి కాళిందియే కావలెనా ॥లాలి॥

కృష్ణా....

2. లలితాంగి రుక్మిణీ లలనా ఏ కావలెనా (కృష్ణ)
కలికాల చిరకాల సత్యభామాయే కావలెనా॥లాలి॥

కృష్ణా....

3. పగడంపూ తరికెళ్ళ బంగారు తొట్టెలో (కృష్ణ)
రంగుమీరగ మీరు పొంగుచూపవళించరా ॥లాలి॥

కృష్ణా....



# పవళింపు పాట

పల్లవి :
పవళింప వేళాయే పురుషోత్తమా...
రవ్వంత సేపైన శయనింపుమా.... ॥ప॥
చరణములు:
1. అసురులను హతమార్చి అలసినావేమో
విశ్రమింపగ నీకు విరిసెయ్య ఉన్నది
వెన్నెల తీగలే విరబూయు వేళ
పన్నగశాయి పానుపు చేరుమా ॥ప॥
2. పుడమినే పాలించి వడలినావేమో
తలవాల్చగా హృదయ కల్హమే ఉన్నది
శ్వాసలో సోహమది సంగీతమే పాడి
క్షణమైన ఎడదేరి కరుణింపుమా ॥ప॥
3. అలనీలి గగనమే అడ్డదూలముగా
దిక్కులే గొలుసులుగా ధరణిపీఠముగా
వీచుగాలులే నీకు వీవెనలు కాగా
విశ్వమెల్లను నీకు ఉయ్యాల కాగా ॥ప॥

# సమర్త పాట

పల్లవి :

సూవీ అనుచు పాడరమ్మా.. సుందరాంగిని చూడరమ్మా
నవ్వు మాట కాదేకొమ్మా... నాలి సమర్త లాడెనమ్మా....
తెల్లచీర కట్టెరమ్మా తోయజాక్షి మెరుగదమ్మా
తల్లిచూచి చెప్పగనే తలను వంచి నవ్వెనమ్మా
॥సువ్వి॥

చరణములు:

1. విష్ణు వరుని పిలవరమ్మా.. విప్పి పంచాగము చూడరమ్మవిప్పి పంచాంగము చూడగానే దివ్యమైన నక్షత్రము యవ్వనంబు చాలదమ్మా.. ఏమి పిడుగుని బాలికమ్మా పంచదార కొబ్బరి చేపంచి పెట్టసాగెరమ్మా
॥సువ్వి॥



# గొబ్బెమ్మ పాట

పల్లవి :

వేదగుహలలో నిదురించిన మా శ్యామసుందరా
గొబ్బిళ్ళో ।
నిదురించిన శ్రీకృష్ణుని లేపిన గోదాదేవికి
గొబ్బిళ్ళో ॥

చరణములు:

1. మదురానగరిలో విహరించిన మా మందర
గిరిధర గొబ్బిళ్ళో ।
రమణీయముగా రంగని చేరిన రంగరమణికీ
గొబ్బిళ్ళో ॥

2. దేవకిపంట వసుదేవసుతుని మందహాసముల
గొబ్బిళ్ళో ।
గోపికలను మేల్కొలిపిన తల్లీ యతిరాజ
సహోదరి గొబ్బిళ్ళో ॥

3. గోవర్ధన గిరిధారి మురారి గోపాలకృష్ణా
గొబ్బిళ్ళో ।
పూమాలలను దాల్చియిచ్చిన చూడికొడుతకు
గొబ్బిళ్ళో ॥

4. కోమల శ్యామల గోకుల బాల యదుకుల
శేఖర గొబ్బిళ్ళో ।
పామాలలను పాడియిచ్చిన పాడికొడుతకు
గొబ్బిళ్ళో ॥
5. వెన్నెల దొంగా వేణు వినోదా బలరామానుజ
గొబ్బిళ్ళో ।
కృష్ణ చరితను గానము చేసిన ఆముక్తమాల్యద
గొబ్బిళ్ళో ॥
6. గోదాదేవిని మదిలో నిలిపిన రంగనాథునికి
గొబ్బిళ్ళో ।
రంగని మదిలో నిండిన గోదా రంగనాయకికి
గొబ్బిళ్ళో ॥
7. మధుసూదన నీ మంగళ మూర్తికి
నీరాజనముల గొబ్బిళ్ళో।
పెరియాళ్వారుల ప్రియతమసుతునకు
నీరాజనముల గొబ్బిళ్ళో ॥ వేద ॥

# కృష్ణాష్టమి

పల్లవి :

ఏలవచ్చెనమ్మ కృష్ణుడేలవచ్చెనే
ఈ మాయదారి కృష్ణుడొచ్చి మహిమ చూపెనె ॥ఏ॥

చరణములు:

1. ఉట్టిమీద పాలుపెరుగు ఎట్లు దించెనే
కొట్టబోతే దొరకడమ్మ చిన్న కృష్ణుడు ॥ఏ॥
2. చీరలన్ని మూటగట్టి చిన్నకృష్ణుడు
పొన్న చెట్టుమీద పంతమాడెనే ॥ఏ॥
3. రవికలన్ని మూటగట్టి చిన్నకృష్ణుడు
పొన్న చెట్టుమీద పంతమాడెనే ॥ఏ॥
4. కాళింది మడుగులోన కలియువాడమ్మా
వీడు బాలుడు కాడమమ్మ పెద్దవాడమ్మా ॥ఏ॥

# చెవులకుట్టించేటపుడు

పల్లవి :
శౌరీ శ్రీహరి కృష్ణా సాష్టాంగ వందనము...
సాక్షాత్కరింపవా... ॥శౌరి॥

చరణములు:

1. ఆరితేరక మునుపే ఆటపాటలలోనా
కోరిమన్నూ తిన్నావని అన్న తెల్పా
ఔర కృష్ణా ఏది నోరని అమ్మ నిను దండింపగా
సారబ్రహ్మాండాండభాండము
సారసాక్షా నోరచూపవే ॥శౌరి॥

2. కొల్లాగొని గోవుల తొలుకొని గోపాల
మేలు మేలని పొగడ మేలన గోపకుల
ఏలగా నొక దొడ్డకొండను వేల నెత్తిన భూవరా
మేలు మేలని గొల్లలందరు చాలగ నిను పొగడ
సొగిరి ॥శౌరి॥

# హారతి పాట

పల్లవి :

హారతు లీయరే అమ్మకు అతివలు
మనమంతా.... సౌభాగ్యవతులంతా...
పసుపు కుంకుమ పూల పళ్ళెమున (2)
జ్యోతులు వెలిగించి... హారతు లీయరే...
॥హారతు॥

చరణములు:

1. జ్యోతి స్వరూపిణికీ... జగన్మాత భవానికీ...
జన్మమృత్యు జర వ్యాధి నివాశికి
జయ జయ ధ్వనులతో.... ॥హారతు॥

2. అంబిక చండికకు పరాంబిక పార్వతికీ
పశుపతి అర్థశరీరిణికీ
పాహి పాహి అనుచూ.... ॥హారతు॥



# అట్లతద్దె పాట

పల్లవి :

ఉప్పులగుప్ప వయ్యారి భామ వన్నెల చిన్నెల
వగలమారి భామ
నిలు నిలు నీలాల రేవదిగో
నీలాల రేవు కాడ నీరెండ పొందులోని నిరుచెట్ల
నీడలోన నెమ్మదిగ పోదామే ॥ఉప్పు॥

చరణములు:

1. భామల్లారా, గొల్లభామల్లార, ముత్యాల్లారా
ముత్చిముకల్లార
నిలునిలు నీలాల రేవదిగో
నల్ల కృష్ణుడొస్తేను చల్లబూనల్
దాచేసి ముద్దుల సుద్దులు మెల్లగ
చెప్పి మెల్లగ మళ్ళీ పోదామే ॥ఉ ॥

2. చిరు చిరు మువ్వలు, చిన్నారి గవ్వలు
గల గల గజ్జెలు, జలడల జువ్వలు
మెల మెల లాడుతు కృష్ణయ్య
అక్కడి కిక్కడిఇక వచ్చినాడు
చిక్కని మీగడ వెన్న తింటు వెన్నెట్లో వన్నెల్లారా
రారే... ॥ఉ ॥

3. మోహన మురళి, మోహన రవళి
ముద్దుల కృష్ణయ్య మధ్యన వుంటే
గొల్లభామలందరూ గుండ్రముగా
చల్లబూనలు చంకన బెట్టి వుల్లామనరా
చిందులు తొక్కుచు
వేణూనాదం తోడ మేళవించి పోదామా
॥ఉ॥1అ

4. సన్నజాజి మొగ్గ సంపెంగ మొగ్గ
ముత్యాల ముత్సిలుక మొగ్గవె భామా
నిలు నిలు నీలా రేవదిగో నాలా రేవుకాడ
నీరెండ పొద్దులోన
నీరుచెట్ల నీడలోన నెమ్మదిగ పోదామే ॥ఉ॥

# దంపతులకు హారతి పాట

పల్లవి : కావవే మహానుభావ కరుణతో ఈ
దంపతులను ॥కావవే॥

చరణములు:

1. పుత్రమిత్ర బంధువులతో
పూర్ణాయుర్దాయువులతో
ధాత్రి యుందు నీదు కీర్తి ధన్యునిగా నుండ
చేసి ॥కావవే॥

2. భూవలయము నందు సకల భోగ
భాగ్యములను ఇచ్చి
బాగుగాను నీదుపాద భక్తి స్థిరముగాను చేసి
॥కావవే॥

3. సాగర శయన కరుణా సాగర గంభీర
సుగుణా
సాగరంబు దాటవేసి సర్వవేళల యందు తోడై
॥కావవే॥



# అక్షరాభ్యాసము

పల్లవి :
విష్ణుదేవు పాదములే విద్యాబుద్ధీ, మాకు
వైష్ణవుల మైతి మింక వదలవో కర్మము
॥ విష్ణు॥

చరణములు:
1. గోవిందుని పాదములే కోరీ, ఇహపరములు
శ్రీవిభుని పాదములే చేరు, వేద శాస్త్రములు
దేవుదేవు పాదములే దిక్కును దెసయు మాకు
భావములో నిలిపితి, బాయరో పాపములు
॥విష్ణు॥
2. హరపాదములే మాకు అన్నపాన భోగములు
పరమాత్మ పాదములే పా...డీ పంటా...
మురహరుపాదములే, ముందర వెనుక -మాకు
శరణంటి మెందైనా చనరో దుఃఖము ॥విష్ణు॥
3. అనంతుని పాదములే ఆయుష్య భౌష్యములు
దనుజారిపాదములే ధన ధాన్య ధర్మములు
ఎనలేని శ్రీవేంకటేశుడితడి పాదాలే
మనసున, గొలిచితి మానరో భవములు॥విష్ణు॥

# భోగిపండ్ల పాట

పల్లవి :

శశిముఖులారా రాదే.. మన పసిబాలులకిపుడు
భోగిపండ్లు పోయిదము... భోగిపండ్లు
పోయుదము ॥శశి॥

చరణములు:

1. అద్దంపు చెక్కిళ్ళు । ముద్దులొలుకుచూనుండు
తీరైన కస్తూరీ తిలకాము మెరసేను ॥శశి॥

2. మూడేసి దోసెళ్ళు । వేడుకతో శిరమూన
ఆశీస్సులు అందిస్తూ పోయిదము భోగిపండ్లు
॥శశి॥

3. వెంకటశివగురుడూ కింకరీవరదూడు ।
శంకలేక మా శిశువునూ కాపాడు ఎల్లవేళల
॥శశి॥

4. మనసు పెరిగి వయసు పెరిగి మంచి మంచి బాటలలో
మన ఆలలు నడవాలనీ, మనమంతా ఆశిద్దాం
॥శశి॥

# షష్ఠిపూర్తి పాట

పల్లవి :

ఆదిదంపతులైన శ్రీ గౌరిశంకరుల
ఆశీర్వదించగా జయమంగళం
పదికాలములు మీరు ఆయురారోగ్యాల
పదిలంగ జీవింప శుభమంగళం ॥ఆది॥

చరణములు:

1. శ్రీలక్ష్మి శ్రీవిష్ణు సిరి వరములందించి
మనసార దీవింప జయమంగళం
విశ్వరూపులని వరము మీ ఇంట సుఖశాంతి
వర్ధిల్లగా నిత్య శుభమంగళం ॥ఆది॥

2. ఉర్వీదేవతలంతా సర్వ మునిగణమంతా
దంపతుల దీవింప జయమంగళం ।
షష్ఠిపూర్తిని జేసె అదృష్ట దంపతుల
తులసీదాసుడు పొగడ శుభమంగళం ॥ఆది॥





# అప్పగింతల పాట

పల్లవి :

కోటి శుభములు కలుగునీకు పోయి రావమ్మా..
ముక్కోటి వేల్పుల దీవెనలతో వెలయు
మాయమ్మా ॥కోటి॥

చరణములు:

1. కీర్తి కాంతుల భాగ్యరాశుల శోభనీదమ్మా
పుట్టినింటికి మెట్టినింటికి పేరు తేవమ్మా
2. అత్తమామలె తల్లిదండ్రులు ఈ క్షణము
నుండి
ఉత్తమ ఇల్లాలిగాను వు మసలుకోవమ్మా
3. మగని మనసు నెరిగి నీవు నడుచుకోవమ్మా
ప్రేమ మీరగ భర్త సేవలు చేసుకోవమ్మా
4. మరిదిబావల ఆడపడుచుల కలిసిమెసలమ్మా
బంధుమిత్రులు సేవకులను ఆదరించమ్మా
5. అల్లుడా మా ముద్దు పట్టిని ఒప్పగించేము
మనసుదీరగ మురిపెమారగ ఏలుకోవయ్యా
6. కల్లకపటము లేని పిల్లను మీకు ఇచ్చేము
కంటిపాపగ వెంటనుండి చూసుకోవదిన

॥కోటి॥

# వరుడికి నలుగు

# పెట్టేటప్పుడు పాడే పాట

పల్లవి :

శ్రీనివాసునకు జయము జయము

వేంకటేశునకు శుభము శుభము

చరణములు:

1. పద్మావతిని పెండ్లి యాడేటి సమయాన
   పరమపావనమైన నీమేన నలుగిడగ
   రావయ్య శ్రీనివాస రావయ్య వెంకటేశ
   ॥రావయ్య॥
2. సంపంగి నూనెతో సుమగంధుములు పూసి
   సొంపుగా నీమేను నలుగు పెట్టెద స్వామి...
   ॥రావయ్య॥
3. పదునాల్గులోకాలు పాలించ వేల్పుడవు
   పరమపురుషా సుగంధ నలుగు
   పెట్టెదమయ్య....॥రావయ్య॥

**4.** పచ్చనీ పందిళ్ళనుడమ భూదేవి పీఠిపై
కూర్చున్న నా స్వామి నలుగు పెట్టెద నీకు ...
॥రావయ్య॥

5. మునివరులు సురనరులు కీర్తించగా స్వామి
మురిపెమైన మేన నలుగు పెట్టెదనయ్య.....
॥రావయ్య॥



# వధువుకి నలుగు పెట్టేటప్పుడు పాడే పాట

పల్లవి :

పద్మావతికి జయము జయము
శ్రీమహాలక్ష్మికి శుభము శుభము

చరణములు:

1. శ్రీనివాసుని పెండ్లి యాడేటి సమయాన
సిరులొల్కు నీమేన నలుగుపెట్టదమమ్మ
రావమ్మ పద్మా.. రావమ్మ లక్ష్మి
॥రావమ్మ॥

2. సంపంగి నూనెతో సుమగంధములు పూసి
సొంపుగా నీమేను నలుగు పెట్టెదమమ్మ
॥రావమ్మ॥

3. పరమ పురుషుని వరించు పుణ్యరాశివి నీకు
పసుపు గంధము తోడ నలుగు పెట్టదమమ్మ
॥రావమ్మ॥

**4.** సురదుందుభులు మ్రోయ సుమవర్షములు కురియ

సురమునులు దీవింప నలుగు పెట్టెదమమ్మ... ॥రావయ్య॥

**5.** తళతళలు నీమేన కళకళల శ్రీవదన

తులసిదాసుని సాక్షి నలుగు పెట్టదమమ్మ ॥రావయ్య॥



# నిశ్చయ తాంబూలాల ప్రధానం

# సందర్భంలో పాడే మారతి పాట

పల్లవి :

మంగళమనరే శ్రీనివాసునకు మంగళమనరే
పద్మావతికి
నిశ్చయ తాంబూలం.. పరిణయ తాంబూలం
॥నిశ్చయ॥

చరణములు:

1. ఆదిదేవుని ఆత్మసాక్షిగా శ్రీపరమేశ్వర
సర్వసాక్షిగా
బ్రహ్మ సరస్వతి మూలసాక్షిగా నిర్ణయించినా
కళ్యాణానికి ॥నిశ్చయ॥

2. సూర్యచంద్రులే ద్వయనేత్రాలుగ
భువనభాండములు కుక్షినిలువగ
శంఖచక్రములు తేజరిల్లగా విశ్వరూపి మన
శ్రీనివాసునకు ॥నిశ్చయ॥

3. పంచభూతములు మోదముచెందగ
పంచవేదములు సన్నుతిజేయగ
కలియుగమ్మున ధర్మమునిలుపగ కారణజన్మ
కాంతి కలయిక ॥నిశ్చయ॥

# నూతన వధువు గృహప్రవేశం

పల్లవి :

మహాలక్ష్మి రావమ్మ శ్రీలక్ష్మి రావమ్మ

మా ఇంట కొలువుండ రావమ్మ

మంళహారతులు గొనుమమ్మా

చరణములు:

1. అష్టలక్ష్మి నీకు స్వాగతము పలికేము

ఇష్టముగ మా ఇంటి సౌభాగ్యములు కలుగ

గృహలక్ష్మివై నీవు రావమ్మా....

॥మంగళ॥

2. పదము పెట్టిన చోట సిరిసంపదలు కలుగ

కరముతాకిన వెనుక దనధాన్యరాశులుగ

గృహలక్ష్మివై నీవు రావమ్మా.... ॥మంగళ॥

3. పతిభక్తితో నీవు పతివ్రతగ వర్ధిల్లు

పదికాలములు పిల్లపాపలతో రాజిల్లు

గృహలక్ష్మివై నీవు రావమ్మా....॥మంగళ॥

4. సకల సుఖశాంతులతో సంసారమును నడుప

తులసిదాసుడు నీకు శుభమంగళము పలుక

గృహలక్ష్మివై నీవు రావమ్మా... ॥మంగళ॥

# నాగవల్లి పాట

ఆడపిల్ల తరుపు వారు :

ఒక్క వెయ్యి ఇస్తాము వక్క పలుకు ఇస్తాము
రావయ్య పెళ్ళి కొడుక నాగవల్లికి

మగపిల్లవాడి తరుపు వారు :

ఒక్క వెయ్యి అక్కర్లేదు వక్క పలుకు అక్కర్లేదు
రామండి మామగారు నాగవల్లికి

ఆ : రెండు వేలు ఇస్తాము రొట్టె ముక్కలిస్తాము రావయ్య
పెళ్ళి కొడుక నాగవల్లికి

మ : రెండు వేలు అక్కర్లేదు రొట్టె ముక్కలక్కర్లేదు
రామండి మామగారు నాగవల్లికి

ఆ: మూడువేలు ఇస్తాము ముచ్చట పిల్లనిస్తాము
రావయ్య పెళ్ళి కొడుక నాగవల్లికి

మ: మూడువేలు అక్కర్లేదు ముచ్చట పిల్లఅక్కర్లేదు
రామండి మామగారు నాగవల్లికి

ఆ : నాలుగువేలు ఇస్తాము నల్లపిల్ల నిస్తాము రావయ్య
పెళ్ళి కొడుక నాగవల్లికి

మ : నాలుగువేలు అక్కర్లేదు నల్లపిల్ల అక్కర్లేదు రామండి
మామగారు నాగవల్లికి

ఆ : ఐదు వేలు ఇస్తాము హారతిపళ్ళెం ఇస్తాము రావయ్య
పెళ్ళి కొడుక నాగవల్లికి
మ :ఐదువేలు అక్కర్లేదు హారతిపళ్ళెం అక్కర్లేదు
రామండి మామగారు నాగవల్లికి
ఆ : ఆరువేలు ఇస్తాము అరటిగెల నిస్తాము రావయ్య
పెళ్ళి కొడుక నాగవల్లికి
మ : ఆరువేలు అక్కర్లేదు అరటిగెల అక్కర్లేదు రామండి
మామగారు నాగవల్లికి
ఆ : ఏడువేలు ఇస్తాము ఏడుపుపిల్లనిస్తాము రావయ్య
పెళ్ళి కొడుక నాగవల్లికి
మ: ఏడువేలు అక్కర్లేదు ఏడుపుపిల్ల అక్కర్లేదు రామండి
మామగారు నాగవల్లికి
ఆ : ఎనిమిది వేలు ఇస్తాము ఎండ్లబండి ఇస్తాము
రావయ్య పెళ్ళి కొడుక నాగవల్లికి
మ: ఎనిమిది వేలు అక్కర్లేదు ఎండ్ల బండి అక్కర్లేదు
రామండి మామగారు నాగవల్లికి
ఆ : తొమ్మిది వేలు ఇస్తాము తొక్కుడు సైకిలిస్తాము
రావయ్య పెళ్ళి కొడుక నాగవల్లికి
మ: తొమ్మిది వేలు అక్కర్లేదు తొక్కుడు సైకిలక్కర్లేదు
రామండి మామగారు నాగవల్లికి

ఆ : పదివేలు ఇస్తాము పందిరి మంచం ఇస్తాము
రావయ్యా పెళ్ళి కొడుక నాగవల్లికి
మ : పదివేలు అక్కర్లేదు పందిరిమంచం అక్కర్లేదు
రామండి మామగారు నాగవల్లికి
ఆ : లక్షవేలు ఇస్తాము లక్ష్మీకాంతాన్నిస్తాము రావయ్యా
పెళ్ళి కొడుక నాగవల్లికి
మ : లక్షవేలు కావాలి లక్ష్మీకాంతం కావాలి వస్తామండి
మామగారు నాగవల్లికి

